ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -355 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 12 ఏప్రిల్ 2026

# అభివృద్ధే సరైన సమాధానం

## టీడీపీ క్యాడర్ తో చంద్రబాబు కాఫీ కబుర్లు..



**క్లీన్ పాలిటిక్స్...పాజిటివ్ ఓటింగ్**
**ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి**
**ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి**
**కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'**
**శిక్షణా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు**

**అమరావతి, ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**
పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు, కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే



మిగతా 2లో.

# ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

## ఇరాన్ ఆస్తుల విడుదలకు అంగీకారం?
లెబనాన్ విషయంలో అస్పష్టత




**ఇస్లామాబాద్ : ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**
అమెరికా-ఇరాన్‌ల మధ్య పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన తొలిదశ చర్చలు ముగిశాయి. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ చర్చల ప్రక్రియ రాత్రి పది గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండి దఫాల వారీగా ఈ చర్చలు జరిగాయి. రాత్రి భోజనం తరువాత కూడా చర్చలు కొనసాగుతాయని తొలుత వార్తలు వచ్చాయి. అయితే, భోజనం తరువాత ఉదయం నుండి ఏకాభిప్రాయానికి వచ్చిన అంశాల వివరాలకు సంబంధించిన సమాచార పత్రాలను ఇరు దేశాల బృందాలు పరస్పరం మార్చుకుని,చర్చల ప్రకియను ముగించాయి. ఉదయం వేరువేరు గదుల్లో ఉండి పాకిస్తాన్ అధికారుల మధ్య వర్తిత్వంతో చర్చలను జరిపిన ఇరు దేశాల బృందాలు మధ్యాహ్నం నుండి ముఖాముఖి సమావేశమయ్యాయి.

మిగతా 2లో.

# మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

-అధికారంలోకి వస్తే బెంగాల్‌లో అమలు చేస్తాం
-ఎన్నికల సభలో ప్రకటన



**జంగీపూర్ : ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**
ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడి మరోసారి విద్వేష రాజకీయాలకు తెరతీశారు. ఎన్నికలలో లబ్ధి పొందడమే లక్ష్యంగా యూనిఫాం సివిల్‌కోడ్ (యుసిసిసి) అంశాన్ని ప్రస్తావించారు. ముర్షిదాబాద్ జిల్లాలోని జంగీపూర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో మోడీ పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ

మిగతా 2లో.

# మోదీ, రాహుల్ సంభాషణ..

**పార్లమెంటు ప్రాంగణంలో అరుదైన దృశ్యం..**
**మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి**
**పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణ స్థల్ వద్ద నివాళి కార్యక్రమం**
**కాసేపు పలు విషయాలపై మాట్లాడుకున్న మోదీ, రాహుల్**



**న్యూఢిల్లీ : ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**
దేశ రాజకీయాల్లో ఉప్పు- నిప్పులా ఉండే ప్రధానమంత్రి మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రాంగణంలో ఒకరినొకరు పలకరించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని పురస్కరించుకుని పార్లమెంట్ లోని 'ప్రేరణ స్థల్' వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఈ అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తొలుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూలే విగ్రహానికి నివాళు లర్పించగా... అనంతరం ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

మిగతా 2లో.

## న్యాయవ్యవస్థపై ప్రజలకు
# నమ్మకం పెరిగింది

హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



2లో.

# ప్రేమోన్మాదిపై పోలీసుల కాల్పులు



2లో.

కడప జిల్లాలో కలకలం...
ఖాజీపేట విద్యార్థిని హత్య కేసు నిందితుడిపై కాల్పులు
పోలీసుల నుంచి తప్పించుకునేందుకు యత్నించిన వెంకటేశ్
నిందితుడి దాడిలో ఇద్దరు పోలీసులకు గాయాలు
మోకాలి కింద కాల్పులు జరిపిన సీఐ వంశీధర్

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

సీమ జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు ప్రాధాన్యం



**అమరావతి, ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**
ఆంధ్రప్రదేశ్‌లో వేసవి సెలవుల కారణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోకుండా, కూటమి ప్రభుత్వం 'డ్రై రేషన్' పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులు వేసవి సెలవుల్లో పౌష్టికాహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఏపీ కూటమి ప్రభుత్వం ఈ వినూత్న నిర్ణయం తీసుకుంది. సాధారణంగా పాఠశాలలు ఉన్నప్పుడు మధ్యాహ్న భోజనం అందుతుంది,

మిగతా 2లో.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

**నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం**
**2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు**
**42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్**
**బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం**
**పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**
కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు.



మిగతా 2లో.

# ముగిసిన అమెరికా-ఇరాన్ తొలిదశ చర్చలు

**మొదటిపేజీ తరువాయి**

ఇలా ఉన్నతస్థాయిలో అమెరికా-ఇరాన్‌ల మధ్య ముఖాముఖీ చర్చలు జరగడం 1979 ఇస్లామిక్ విప్లవం తరువాత ఇదే మొదటిసారి! విశ్వసనీయ వర్గాలను ఉటంటకిస్తూ ఈ చర్చల్లో కొంత పురోగతి ఉన్నట్లు 'అల్‌జజీర' వార్తా సంస్థ తెలిపింది. ఖతార్‌తో పాటు వివిధ ఇతర దేశాల్లో స్థంభింపచేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరిచినట్లు చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారని సంస్థ పేర్కొంది.ఒక్క ఖతార్‌లోనే దాదాపు 55 వేల కోట్ల రూపాయల ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీకరించినట్లు సమాచారం. వివిధ ఇతర దేశాల్లో కూడా చమురు విక్రయాల ద్వారా లభించిన మొత్తం అమెరికా ఆంక్షల కారణంగా స్తంభించిపోయి ఉంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని విడుదల చేయడానికి అంగీకరించినట్లు చెబుతున్నారు. అరుతే, అమెరికా నుండి ఎటువంటి ప్రకటన రాలేదు. అదే సమయంలో చర్చల వివరాలను, సాధించిన ఫలితాలను రాత్రి 12 గంటల వరకు కూడా ప్రకటించలేదు. అదే సమయంలో లెబనాన్‌పై కాల్పుల విరమణకు చర్చల్లో ఇరాన్ పట్టుబట్టినప్పటికీ అమెరికా స్పందన, దానిపై ఇరాన్ వైఖరి ఏమిటన్నది తెలియరాలేదు. మరోవైపు చర్చలు జరుగుతున్న సమయంలో కూడా ఇజ్రాయల్ లెబనాన్‌పైకాల్పులు కొనసాగించింది.

**తొలుత పాక్ ప్రధానితో భేటీ**

ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నేతృత్వంలోని అమెరికా బృందం, పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘెర్ గలిబాఫ్ నేతృత్వంలోని ఇరాన్ ప్రతినిధి బృందం తొలుత పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో విడివిడిగా భేటీ అయ్యాయి. అనంతరం ఇస్లామాబాద్ నగరంలోని ఒక ఫైవ్ స్టార్ హోటల్ వేదికగా అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య చర్చలు ప్రారంభమైనాయి. తొలుత వేర్వేరు గదుల్లో కూర్చున్నారు. వారు పాకిస్తాన్ అధికారుల ద్వారా పరస్పరం సందేశాలను ఇచ్చి పుచ్చుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామ అనంతరం ముఖాముఖి సమావేశమయ్యారు.

**అమెరికా, ఇరాన్ ప్రతినిధులు వీరే**

అమెరికా ప్రతినిధి బృందంలో వైస్ ప్రెసిడెంట్ జె.డి వాన్స్, ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సలహాదారు, అల్లుడు జేర్డ్ కుష్నెర్ ఉన్నారు. ఇక ఇరాన్ ప్రతినిధి బృందంలో ఆ దేశ పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘెర్ ఘాలిబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఉన్నారు. అమెరికా ప్రతినిధి బృందం ప్రత్యేక విమానంలో శనివారం తెల్లవారుజామునే ఇస్లామాబాద్‌కు చేరుకుంది. ఇక ఇరాన్ ప్రతినిధులతో కూడిన విమానం శుక్రవారం రాత్రి పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించగానే, దాని చుట్టూ యుద్ధ విమానాలను మోహరించి ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్(అవాక్స్)తో పాకిస్తాన్ వాయుసేన భద్రతను కల్పించింది. ఇరాన్ విమానం ఇస్లామాబాద్‌కు చేరుకునే వరకు ఇదే విధమైన పకడ్బందీ పహారాను అందించారు.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

### హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

**విశాఖపట్నం, ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;** చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస




కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# ప్రేమోన్మాదిపై పోలీసుల కాల్పులు

### కాల్పుల్లో నిందితుడు వెంకటేశ్ కాలుకు గాయాలు





**కడప, ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**

ఖాజీపేట విద్యార్థిని రామకీర్తనను చంపిన ప్రేమోన్మాది వెంకటేష్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. నిందితుడిని మైదుకూరు నుంచి తీసుకెళుతుండగా.. బాసాపురం చెక్‌పోస్ట్ దగ్గర పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అడ్డుకోవటంతో వారిపై దాడి చేశాడు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే సీఐ వంశీధర్ నిందితుడిపై కాల్పులు జరిపారు. దీంతో నిందితుడి కాలికి గాయం అయింది. పోలీసులు అతడిని కడప రిమ్స్‌కు తరలించారు. కడప జిల్లాలోని ఖాజీపేట మండలం ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్ అనే యువకుడు, అదే మండలం ఖాజీపేట అగ్రహారానికి చెందిన రామకీర్తనను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసేవాడు. ఇందుకు బాలిక నిరాకరించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాడు. శుక్రవారం మధ్యాహ్నం బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అక్కడికి వెళ్లాడు. పెళ్లి చేసుకోమంటూ ఒత్తిడి తెచ్చాడు. బాలిక ఇందుకు ఒప్పుకోకపోవటంతో ఆగ్రహానికి గురయ్యాడు. వెంటతెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడికి దిగాడు. బాలిక గొంతు కోసి అక్కడినుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బాలిక తండ్రి శ్రీనివాసులు హుటాహుటిన ఇంటికి వెళ్లాడు. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆమెను చేతులతో మోసుకొని వాహనంలోకి చేర్చాడు. కూతురిని కడప రిమ్స్‌కు తరలించే ప్రయత్నం చేశాడు. కొనఊపిరితో ఉన్న బాలిక వెంకటేశ్‌తో పాటు ప్రవీణ్ అనే వ్యక్తి పేరును తండ్రికి చెప్పింది. మార్గం మధ్యలో చెన్నూరు వద్ద ప్రాణాలు కోల్పోయింది.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఁయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకీకరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం



హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# అభివృద్ధే సరైన సమాధానం



**మొదటిపేజీ తరువాయి**

మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రొగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మోదీ, రాహుల్ సంభాషణ..

**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలో ప్రధాని మోదీ పార్లమెంట్ ప్రాంగణానికి చేరుకోగానే సమయానికే రాహుల్ గాంధీ అక్కడకు చేరుకున్నారు. వాహనం దిగి వచ్చిన మోదీకి రాహుల్ మర్యాదపూర్వంగా నమస్కరించారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై ముచ్చటించుకున్నారు. ప్రధాని ఏదో అడుగుతుండగా రాహుల్ దానికి సమాధానం ఇస్తున్నట్లుగా ఉన్న ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో రాజకీయ వాగ్యుద్ధం నడుస్తున్న తరుణంలో, పార్లమెంట్ సాక్షిగా ఇద్దరు అగ్రనేతలు ఇలా సౌహార్దపూర్వక వాతావరణంలో మాట్లాడుకోవడం విశేషం. సభలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నప్పటికీ, దేశం గర్వించదగ్గ మహాత్ముని జయంతి వేడుకల్లో రాజకీయ విభేదాలను పక్కన పెట్టి కలిసి కనిపించడం ప్రశంసనీయం.

# వేసవి సెలవుల్లో విద్యార్థులకు డ్రై రేషన్

**మొదటిపేజీ తరువాయి**

కానీ సెలవుల్లోనూ వారి ఇంటికే రేషన్ పంపే డ్రై రేషన్ కార్యక్రమాన్ని తొలిసారిగా ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు సెలవుల్లో పౌష్టికాహార లోపానికి గురికాకుండా చూడటమే ఈ పథకం లక్ష్యం. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, ప్రకాశం జిల్లాల్లోని 51 కరువు మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎంపిక చేసిన కరువు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9 తరగతులు పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఈ డ్రై రేషన్ అందజేస్తారు. ప్రాథమిక స్థాయి (1-5 తరగతులు) ఉన్నత పాఠశాల స్థాయి (6-9 తరగతులు) విద్యార్థులకు ఈ డ్రై రేషన్ అందిస్తున్నారు. ప్రతి విద్యార్థికి సెలవుల కాలానికి సరిపడా కింది వస్తువులను పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాల పిల్లలకు 4 కిలోలు, ఉన్నత పాఠశాల పిల్లలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తారు. ఒక్కో విద్యార్థికి 35 కోడిగుడ్లు, పోషకాల కోసం 21 చిక్కీలు ఇస్తారు. సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. విద్యార్థి లేదా వారి తల్లిదండ్రుల ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ లేదా క్షిఖ ధ్రువీకరణ ద్వారానే సరుకులు అందజేస్తారు. పంపిణీ పూర్తయిన వెంటనే ఆ వివరాలను ప్రభుత్వం కేటాయించిన మొబైల్ యాప్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ ప్రక్రియను నేరుగా పర్యవేక్షిస్తారు. సెలవుల్లోనూ విద్యార్థుల ఆరోగ్యం, పోషణ బాధ్యతను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం వేలమంది విద్యార్థుల కుటుంబాలకు పెద్ద ఊరటనిస్తోంది.

# మోడీ నోట మళ్లీ యుసిసి మాట!

**మొదటిపేజీ తరువాయి**

ఆయన బెంగాల్‌లో బెంగాలీయులు మైనార్టీలుగా మారుతున్నారని చెప్పారు. దీనిని తాము ఎటువంటి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చెప్పారు. అందుకే యుసిసిని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకునే బిజెపి మ్యానిఫెస్టోలోనూ ఈ అంశాన్ని పొందు పరిచినట్లు చెప్పారు. బెంగాల్‌లోని ప్రస్తుత టిఎంసి ప్రభుత్వం,. దాని అధినేత మమతా బెనర్జీ చొరబాటు దారుల మద్దతుపై ఆధారపడుతున్నారని ఆయన అన్నారు. అటువంటి వారందరిని గుర్తించి వెనక్కి పంపివేస్తామని అన్నారు. 'మహా జంగిల్ రాజ్' పాలనకు ముగింపు పలకడానికే యుసిసి అంశాన్ని మ్యానిఫెస్టోలో కూడా చేర్చామని, తృణమూల పాలన అంతానికి అది ఒక రోడ్‌మ్యాప్ అని చెప్పారు. మమత బెనర్జీ తన పాత నినాదం 'మా-మాటి-మానుష్'ను విడిచిపెట్టేశారని, చొరబాటు దారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో వేగంగా జనాభా పెరుగడమే దీనికి నిదర్శనమని చెప్పారను.

# జెఇఇ మెయిన్ తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదల

**న్యూఢిల్లీ : ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;**



దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన జెఇఇ మెయిన్ (2026) తుది విడత ఆన్‌లైన్ పరీక్షల ప్రాథమిక 'కీ' విడుదలైంది. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. తాజాగా జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టిఎ) పేపర్-1 పరీక్షకు సంబంధించిన ప్రొవిజినల్ ఆన్సర్ 'కీ', రెస్పాన్స్ షీట్లను శనివారం రాత్రి విడుదల చేసింది. ఈ కీపై ఈ నెల 13వ తేదీ రాత్రి 11:50 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపింది. ఈ అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం తుది 'కీ'తో పాటు అభ్యర్థులు సాధించిన మెరుగైన స్కోరును పరిగణనలోకి తీసుకొని ఫైనల్ ర్యాంకులను ప్రకటించనుంది. ఈ ఏడాది జెఇఇ మెయిన్ తుది విడత పరీక్షలకు దాదాపు 11.23 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 11.06 లక్షల మంది పేపర్ -1 (బిఇ/బిటెక్) పరీక్ష రాయగా.. దాదాపు 55 వేల మంది పేపర్-2 (బిఆర్‌కె, బి ప్లానింగ్) పరీక్షకు హాజరయ్యారు. జెఇఇ మెయిన్ పేపర్-1 ఫలితాలను ఈ నెల 20 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు ఇటీవల ఎన్‌టిఎ ఓ ప్రకటనలో తెలిపింది.

# పాములపాడు లో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే 200 జయంతి వేడుకలు




**పాములపాడు ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ ;** మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా పాములపాడు లో ఘనంగా వేడుకలు నిర్వహించారు , ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి బీసీ, ఎస్సీ , ఎస్టీ , మైనార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు , కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ 1827లో మహాత్మా జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని మాలి బీసీ కులంలో జన్మించిన పూలే విద్య ద్వారా సమాజ శ్రేయస్సు సాధ్యమని నమ్మారు చిన్ననాటి నుంచి విద్యాభ్యాసం కొనసాగించి స్కాటిష్ హై స్కూల్లో చదువుకున్నారు , విద్యార్థి దశలోనే మానవ హక్కుల పై ప్రభావితమై సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు 1848లో జరిగిన ఒక సంఘటన ఆయనను మరింతగా చైతన్యవంతుడిని చేసింది , అదే సంవత్సరం దళిత బాలికల కోసం మొదటిసారిగా పాఠశాలను ప్రారంభించారు తన భార్య సావిత్రిబాయి పూలేను టీచర్గా నియమించి దళిత బాలికలకు విద్యను ప్రారంభించారు బాలికల విద్య వితంతువు పునర్వివాహం అనాధలకు ఆశ్రయం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు, 1855లో రాత్రి పాఠశాలలు ప్రారంభించడం ఆయన మరో గొప్ప కృషి గా నిలిచింది 1872లో సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించారు రైతులు కూలీల హక్కుల కోసం కూడా ఉద్యమించి బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు, 1887లో ఆయనకు మహాత్మా అనే బిరుదును ప్రధానం చేయబడింది ఆయన మరణించినప్పటికీ ఆయన ఆలోచనలు సమాజానికి మార్గదర్శకునిగా నిలిచాయి ,ఈ సందర్భంగా దాసరి రామచంద్రయ్యకు మహాత్మా జ్యోతిరావు పూలే సేవారత్న అవార్డును జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు అందజేశారు , కార్యక్రమంలో డాక్టర్ నాగన్న , గోపాల్ , మురళి , అబ్రహం ,అంకన్న, రాము, స్వాములు, సురేంద్ర ,శంకర్ తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ స్కూల్స్, కాలేజెస్ వద్దు..
# ప్రభుత్వ కాలేజీలు , లోకల్ ప్రైవేట్ కాలేజీ ముద్దు

**నంద్యాల, ఏప్రిల్ 11, (రిపబ్లిక్ న్యూస్):** కార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ల కోసం ర్యాంకుల మాయాజాలంతో తల్లిదండ్రులను మాయ చేస్తూ ప్రవేశాలు జరుగుతున్నాయని ఈ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల్ని చేర్పించొద్దని శనివారం ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో ఏ అద్భుతాలు లేవు. వేలమంది విద్యార్థులు వాటిలో చదువుతుంటారు. ఏ వందో 200 మందికి ర్యాంకులు వస్తాయి. వాటిని చూపించి ప్రచారం మాధ్యమాల్లో ఊదరగొడతారు. మిగిలిన వారు ఏమయ్యారో ఎవరికి కనిపించరు. అసలు ఎంతమంది ఫెయిల్ అయ్యారో కూడా తెలియదు ఎక్కడెక్కడ చదువుతున్న వారిని వాళ్ళ లెక్కల్లో రాసుకుంటారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో సరిగ్గా అర్థమయ్యేలా విద్యార్థులకు కేటాయించే ఉపాధ్యాయ బోధన ఉండదు అని అభిప్రాయపడ్డారు. విద్యార్థులపై మరింత ఒత్తిడి తీసుకొచ్చే వారి మానసిక ఆనందాన్ని కొల్లగొట్టి కేవలం ఒక యంత్రంలా విద్యార్థిని మార్చి వాళ్ళ ర్యాంకుల బ్యానర్ పై వస్తే చాలు అని చాలా కార్పొరేట్ విద్యాశక్తులు ప్రయత్నిస్తున్నాయి అని విమర్శించారు. తల్లిదండ్రులను



వివిధ రకాల ఫీజులు పేరుతో పీల్చి పిప్పి చేసి పీల్చేస్తుంటారు. అసలు ఇంటర్మీడియట్ పిల్లలు బాగా ఎదిగే కీలక వయస్సు కానీ అలాంటి వయస్సులో కూడా విద్య ఒత్తిడి తీసుకొచ్చి కార్పొరేట్ కళాశాలలో రాత్రింబగళ్లు చదివించి వారి భావోద్వేగాలతో ఆడుకుంటారు. తద్వారా చాలామంది కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాలు పడడం ఈ ఒత్తిడి కారణంగానే అని మాట్లాడుతూ ప్రభుత్వ, చిన్న ప్రైవేటు కాలేజీలో చదివిస్తే విద్యార్థిపై మరింత ఏకాగ్రత ఉపాధ్యాయుడు చూపించగలడని తద్వారా ఉల్లాసమైనటువంటి విద్య విద్యార్థి పొందే జీవితంలో ఒక ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పిల్లలు స్వతంత్రంగా ఎదిగేలా చేస్తారు. తక్కువ మంది పిల్లలు ఉన్నందువల్ల చదువులో వెనుకబడిన వాళ్ల మీద కూడా బాగా శ్రద్ధ పెడతారు అన్నిటికీ మించి వీటిలో తీవ్రమైన ఒత్తిడి ఉండదు. ఆందోళన ఉండదు. పిల్లలు ఉల్లాసంగా ఉండడానికి బహుముఖ కార్యక్రమాలు కూడా ప్రోత్సహిస్తారు. ఇది పిల్లల ఎదిగేలా చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, కార్తీక్, మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**సమానత్వం, విద్యా ప్రాధాన్యతపై పూలే ఆశయాలను కొనసాగిద్దాం -అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పేర్కొన్నారు.అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది కలిసి మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నారాయణ, పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**“ఆపరేషన్ వజ్రప్రహార్”లో భాగంగా మాదకద్రవ్యాల అరికట్టడంపై దృష్టి - 48 వాహనాలు స్వాధీనం**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం “ఆపరేషన్ వజ్రప్రహార్”లో భాగంగా శనివారం జిల్లా వ్యాప్తంగా మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఈగల్ ఐజి ఏకే రవి కృష్ణ ఐపిఎస్ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.

పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో తుగ్గలి మండలం రామళ్ళ గ్రామం, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లో కడివెళ్ళ గ్రామం, ఆదోని సబ్ డివిజన్‌లో ఆదోని టౌన్, కర్నూలు సబ్ డివిజన్‌లో కర్నూలు నగరం మరియు బి. తాండ్రపాడు, టీవీ9 కాలనీలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు సహా మొత్తం 240 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 2,000 మంది వ్యక్తులను తనిఖీ చేయగా, 400 వాహనాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 48 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని పోలీసులు వివరించారు.ప్రజలు తమ పరిసరాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, ఇలాంటి ప్రత్యేక తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య,





ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ తదితరులు, సిఐలు, ఎస్సైలు మరియు ఈగల్ టీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ

**ఏఎంసీ వార్డులో ఎలక్ట్రికల్, ఆక్సిజన్ పనుల పరిశీలన -రోగులకు నిరంతర సేవలు అందించాలని ఆదేశం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)**కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలోని ఏఎంసీ వార్డును సందర్శించిన ఆయన, ప్రస్తుతం జరుగుతున్న ఎలక్ట్రికల్ పనులు మరియు నూతన ఆక్సిజన్ ప్యానెల్ బోర్డ్స్ అమరికను పరిశీలించారు.పనుల నాణ్యతను సవివరంగా తనిఖీ చేసిన సూపరింటెండెంట్, విద్యుత్ మరియు ఆక్సిజన్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం వార్డులో రోగులకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించిన ఆయన, వైద్య సిబ్బందితో మాట్లాడి వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని, రోగుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# స్వచ్ఛతకే తొలి ప్రాధాన్యత : నగరంలో చెత్త సేకరణకు కొత్త దిశ

**20 వాహనాల ప్రారంభం- 100% డోర్-టు-డోర్ గార్బేజ్ కలెక్షన్ లక్ష్యం -కమిషనర్ పి. విశ్వనాథ్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)** నగరంలో స్వచ్ఛతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ 100 శాతం ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు.శనివారం ఎన్ఆర్ పేటలోని నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసిన చెత్త సేకరణ వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగరంలో చెత్త సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి మొత్తం 91 ఆటోలు మంజూరు చేయబడినట్లు వెల్లడించారు. అందులో భాగంగా తొలి విడతలో 20 వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.నగర ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా



బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి శానిటేషన్ మైక్రో పాకెట్ పరిధిలో సిబ్బంది వివరాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గార్బేజ్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి



పర్యవేక్షణను కట్టుదిట్టం చేసినట్లు చెప్పారు.రహదారులు, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, డిఈఈ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిజిహెచ్ లో ‘విశ్రామ్ సదన్’ నిర్మాణంపై ఉన్నత స్థాయి సమీక్ష

**రూ.14.6 కోట్లతో 150 పడకల భవనండ 18 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశాలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో (జిజిహెచ్) రోగుల సహాయకుల వసతి సౌకర్యార్థం నిర్మించనున్న ‘విశ్రామ్ సదన్’ ప్రాజెక్టుపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (సిఎస్ఆర్) మరియు ఎన్బిసిసి ప్రతినిధులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.గత నవంబర్ 25న జరిగిన ప్రాథమిక చర్చల అనంతరం, నేడు పనుల పురోగతి, కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విశ్రామ్ సదన్ నిర్మాణానికి అవసరమైన మాస్టర్ ప్లాన్, డిజైన్లు ఇప్పటికే సిద్ధమయ్యాయని తెలిపారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సమీపంలో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు



చెప్పారు. గ్రౌండ్ వర్క్ పూర్తి చేసి త్వరలో శంకుస్థాపన కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

రూ.14.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ 150 పడకల భవనాన్ని 18 నెలల కాలపరిమితిలోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎన్బిసిసి అధికారులను ఆదేశించారు.

ఈ భవనం పూర్తిగా రోగుల సహాయకుల కోసం మాత్రమే కేటాయించబడుతుందని, వారికి సౌకర్యవంతమైన వసతి కల్పించేలా మరియు పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భవనం పూర్తయ్యాక అటెండెంట్ల వివరాల నమోదు కోసం పారదర్శక విధానం అమలు చేస్తామని, భద్రత మరియు పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

దూర ప్రాంతాల నుండి వచ్చే పేద రోగుల సహాయకులకు ఆసుపత్రి ప్రాంగణంలో సురక్షితమైన ఆశ్రయం కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల అభివృద్ధి కార్యాలయం సిబ్బంది



**ఓర్వకల్లు ప్రతినిధి, ఏప్రిల్ 11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శనివారం రోజునమండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా ఓర్వకల్లు మండల అభివృద్ధి కార్యాలయంలోకార్యాలయం సిబ్బంది అందరు కలిసి మహాత్మ జ్యోతిరావు పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు మండల పరిషత్ అధికారులు ఘనంగా నిర్వహించారు

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్.**

ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ అభివృద్ధి పథకాలతో అభివృద్ధి బాటలో పయనిస్తుంటే,2019లో కోవిడ్-19 పురుడు పోసుకుని దేశాన్ని ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది కోవిడ్ మొదలైనప్పటి నుంచి అప్పులు చేసి పంటలు పండిస్తే తుఫానులు వడగాలులు భారీవర్షాలు పండిన పంటలను నేలపాలు చేస్తూ రైతులను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి ఈ కోవలో అప్పుల మీద అప్పులు పెరుగుతున్నాయే తప్ప తరగడం లేదని నిరుత్సాహంతో,బాధతో అప్పుల బాధను భరించలేక





ఓబులవారిపల్లి మండలంలోని పెద్ద ఓరంపాడు పంచాయతీ బెస్ట్ పల్లెలో ఓ రైతు ఆత్మహత్యవిషాదం చోటు చేసుకున్నది, వివరాలలోకి వెళితే బెస్ట్ పల్లి గ్రామానికి చెందిన యువరైతు కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయంలో తీవ్ర నష్టాలు రావడంతో అప్పుల బాధతాలలేక సారా సురేష్ అనే యువ రైతు గురువారం సాయంత్రం తన పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేశారు, సురేష్ పురుగుల మందు తాగి కోన ఊపిరితో తన పొలంలోనే పడి ఉండడంతో భర్త ఇంకా ఇంటికి రాలేదని ఆయన భార్య పిల్లలతో కలిసి వ్యవసాయ పోలమునకు వెళ్లి చూడగా భర్త స్థితిని గమనించిన భార్య వెంటనే గ్రామంలోని కొందరికి సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ సహాయముతో హుటాహుటిన పొలం నుండి సురేష్ ను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి గురువారం తరలించగా చికిత్సచేసిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఇతనిని వెంటనే కడప రిమ్స్ కు తరలించమని చెప్పగా హుటాహుటిన రిమ్స్ హాస్పిటల్ కి తరలించడం జరిగినది, రిమ్స్ లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి సారా సురేష్ మృతి చెందాడని డాక్టర్లు నిర్ధా రించడంతో కుటుంబ సభ్యుల ఏడుపు బాధల తో శవాన్ని తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు బెస్తపల్లె స్వగృహానికి తీసుకురావడం జరిగింది, సురేష్ కు వయసు సుమారు 45 సంవత్సరాలు ఉంటాయని ఆయనకు ఇద్దరు భార్యలు తొలి భార్య మరణించడంతో రెండవ వివాహం చేసుకున్నారు,నలుగురు చిన్నపిల్లలు ఉన్నారు గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయినది సురేష్ చాలా మంచి వ్యక్తిని విషాదముతో ఆవేదనతో గ్రామస్తులు తెలియజేశారు, కరోనా సమయము నుండి ఇప్పటివరకు వ్యవసాయంలో అరటి బొప్పాయి తదితర పంటలు అప్పులు చేసి వేసినప్పటికీ వ్యవసాయంలో తీవ్ర నష్టాలు ఎదురయ్యి అప్పులు తీర్చలేక నానా బాధలు పడుతూ అప్పుల వాళ్లకు చెప్పుకోలేక ఇంట్లో భార్యాబిడ్డలకు అరకోరా సౌకర్యాలు అందిస్తూ నిరంతరం అప్పుల బాధతో బాధపడుతుండేవాడని కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలియజేశారు, ఈ నేపథ్యంలో మరణమే శరణ్యమని నిర్ధారించుకొని పురుగుల మందు తెచ్చుకుని నష్టాలు తెచ్చిన వ్యవసాయ పొలంలోనే పురుగుల మందు తాగి ఈ ఘటనకు, పాల్పడి ఉంటాడని పిల్లలను భార్యను అనాధలను చేసి వెళ్లిపోయాడని గ్రామస్తులు ఆవేదనతో అన్నారు, సురేష్ మరణ వార్త తెలుసుకున్న జనసేన పార్టీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్చార్జి, కూడా చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, స్థానిక నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు తిరుపాల్ పలువురు కూటమి నాయకులు సురేష్ పార్థివ దేహాన్ని పరామర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేష్ తెలుగుదేశం పార్టీ వీరాభిమాని అని ఇంతవరకు తెలుగుదేశం పార్టీ తప్ప వేరే పార్టీలో చేరలేదని గొప్ప పార్టీ కార్యకర్తలని వారు అన్నారు, పార్టీ తరపున ప్రభుత్వ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు సురేష్ మృతదేహానికి అంతిమ సంస్కారాలు శనివారం నిర్వహించారు,

## మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన తెలుగుతమ్ముళ్లు



**పాములపాడు ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండల కేంద్రంలో గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి రావు పూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, పాములపాడు సొసైటీ ఛైర్మెన్ రాయపాటి గోవిందు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల. నాగరాజు, టిడిపి మండల సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, తెలుగుయువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాష, మండల బిసి సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు సోమ్లు నాయక్, మైనారిటీ నాయకులు హాఫిజ్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు బొల్లెద్దుల మోహన్ లు మాట్లాడుతూ సమాజంలో ఉన్న కులవివక్షను నిర్మూలించడానికి, అణగారిన వర్గాల హక్కుల కోసం, దళితుల మరియు మహిళల విద్యకోసం సత్యశోదక్ సమాజ్ ను ఏర్పాటు చేసి విద్యను అందించారని, మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన ఆశయాలను మనమందరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని మధు, తెలుగుయువత ఉపాధ్యక్షుడు విక్రమ్ గౌడ్, నాగ లింగమయ్య,శంకర్ రాములు నాయక్, జనార్ధన్ నాయక్, వెంకటేష్, సద్దాం, బ్రహ్మయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన

### వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని రాంభూపాల్ రెడ్డి

**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడి, సమాజంలో సమానత్వం కోసం మార్గం చూపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి,ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ,సమాజంలో అణగారిన వర్గాలకు విద్యా హక్కులు కల్పిస్తూ, మహిళల సాధికారతకు పునాది వేసిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలు నిలబెట్టడంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పూలే ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళ నేతలు, అనుబంధ విభాగాలలో వివిధ హోదాల్లో ఉన్నవారు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుద

## కర్నూలులో ఘనంగా రైతు సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవం

### రైతు ఉద్యమాల చరిత్రను గుర్తుచేసిన నాయకులు సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగించాలని పిలుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)**



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని కర్నూలులోని స్థానిక సి.ఆర్. భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కల్లూరు మండల కార్యదర్శి బి.బి. రాముడు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కే. జగన్నాథం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయనతో పాటు కర్నూలు నగర సిపిఐ కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు ఉద్యమాల చరిత్రను విశదీకరించారు.

బ్రిటిష్ పాలనలో రైతులు, గ్రామీణ పేదలు తీవ్ర దోపిడీకి గురయ్యారని పేర్కొంటూ, 1936 ఏప్రిల్ 11న లక్నోలో అఖిల భారత కిసాన్ సభ స్థాపనతో రైతు ఉద్యమాలకు కొత్త దిశ లభించిందన్నారు. స్వామి సహజానంద సరస్వతి, ప్రొఫెసర్ ఎన్.జి. రంగా వంటి ప్రముఖుల పాత్రను వారు స్మరించారు.

ఆంధ్ర ప్రాంతంలో 1928లోనే గుంటూరులో రైతు సంఘం ఏర్పడి భూమి పన్నులు, జమీందారీ వ్యవస్థ, అప్పుల సమస్యలపై పోరాటాలు ప్రారంభమైనట్లు తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకు జరిగిన చారిత్రాత్మక పాదయాత్రతో రైతు సమస్యలు జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత పొందాయని అన్నారు.

ఈ ఉద్యమాల ఫలితంగా 1938లో వ్యవసాయ రుణ విమోచన చట్టం అమల్లోకి వచ్చిందని, తరువాతి కాలంలో కూడా రైతు సంఘాలు నిరంతరం పోరాటాలు కొనసాగించాయని పేర్కొన్నారు. తెలంగాణ విముక్తి పోరాట సమయంలో పేదలకు భూముల పంపిణీ, కౌలు రైతుల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించాయని వివరించారు.

ఇటీవలి కాలంలో కూడా రైతుల సమస్యల పరిష్కారం కోసం కిసాన్ సభ కట్టుబడి పనిచేస్తోందని, రైతులు ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి సి. మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష, నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, బీసన్న, అశోక్, రామాంజనేయులు, చాంద్ భాషా, మల్లన్న రాజు, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు పూలే ఆద్యుడు



**అనంతపురం సంక్షేమం, ఏప్రిల్ 11,( రిపబ్లిక్ న్యూస్ ):** సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం నగరంలోని ఎల్బీనగర్ లో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి భవనం(సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ) నందు ఆయన చిత్రపటానికి పట్టణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల ఫక్రుద్దీన్ , ఎల్బీనగర్ భాష పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**కుల వివక్ష నిర్మూలనకు పూలే కృషి చిరస్మరణీయం**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం సత్యశోధక్ సమాజ్ స్థాపించి అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన తోడ్పడ్డారని గుర్తుచేశారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించిన ఘనత ఆయనదేనని, సావిత్రిబాయి పూలేతో కలిసి స్త్రీ విద్యకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. కుల వివక్ష నిర్మూలనకు,మహిళా విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, ఐ ఎఫ్ టు యు నగర కార్యదర్శి ముష్టూరు ఎర్రి స్వామి, కమిటీ సభ్యులు మున్నా, కటారి రాజు, ఎల్బీనగర్ ఎర్రి స్వామి,కాలనీ కమిటీ సభ్యులు లక్ష్మీదేవి, శ్యామల, వన్నూరుబి, చిన్ని, కటిక మాబు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయం

### విద్యతోనే సమాజ మార్పు సాధ్యం -కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)**



జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయమని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఫూలే 199 వ జయంతి సందర్భంగా నగరంలోని బిర్లా గేట్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి ఎంపీతో పాటు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమైంది.

**సంస్కరణల దిశగా ఫూలే కృషి**



ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ఫూలే మూఢనమ్మకాలతో నిండిన కాలంలో విద్యను ఆయుధంగా ఉపయోగించి సామాజిక మార్పుకు కృషి చేశారని తెలిపారు. మహిళా విద్యకు ఆయన భార్య సావిత్రిబాయి ఫూలే చేసిన సేవలను గుర్తుచేస్తూ, సమాజ చైతన్యానికి వారి పాత్ర అపారమని అన్నారు. వితంతువులకు ఆశ్రయం కల్పించడం వంటి సంస్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు.

బీసీల సాధికారతకు ఐక్యత అవసరమని, వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కర్నూలులో బీసీ భవనం నిర్మాణానికి మంత్రి టీజీ భరత్ గుప్తా రూ.1 కోటి మంజూరు చేశారని, ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మిగనూరు, ఆదోని తదితర ప్రాంతాల్లో వివిధ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు వివరించారు.

**అక్షరాస్యతపై ఆందోళన**

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ఫూలే మహిళా విద్య, సమానత్వం కోసం చేసిన పోరాటం ఆదర్శమని అన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతం 57% మాత్రమే ఉండటం, మహిళల అక్షరాస్యత 37%గా ఉండటం ఆందోళనకరమని తెలిపారు. బాల్య వివాహాలు, కుల వివక్షత నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

**బీసీ అభివృద్ధికి చర్యలు అవసరం**

జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ ఎంపీ నిధులతో 20 బీసీ హాస్టళ్లకు మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ బీసీలకు విద్య, ఉపాధి, రుణ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జ్యోతిబా ఫూలే వేషధారణలో అరవింద్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. బీసీ పాఠశాల విద్యార్థినులు జ్యోతిబా ఫూలేపై ప్రదర్శించిన నృత్యరూపకం సభికులను అలరించింది

# ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కేంద్రం కుట్రలు

**వీబీ జీ రాంజీ చట్టంతో రాష్ట్రంపై పెనుభారం**

**ఎన్డీయేలో టీడీపీ భాగస్వామిగా ఉండీ ప్రయోజనమేంటి**

**ఉపాధి చట్టం పరిరక్షణకు కలిసికట్టుగా పోరాడుదాం**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత స్పష్టీకరణ**

**సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం**

**పాదయాత్రకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్ పార్టీ**



**శ్రీ సత్య సాయి /బత్తలపల్లి ఏప్రిల్ 11,( రిపబ్లిక్ న్యూస్):** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కుట్ర చేస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. కేంద్రం కొత్తగా తెచ్చిన వీబీ జీ రాంజీ చట్టం వల్ల రాష్ట్రంపై పెద్ద ఎత్తున భారం పడుతుందని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీల హక్కుల కోసం సీపీఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బండ్లపల్లి వరకు చేపట్టి పాదయాత్రకు వైసీపీ నేతలు సంఘీభావం తెలిపారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం లింగారెడ్డిపల్లి క్రాస్ వద్ద సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యను అనంతతో పాటు మాజీ మంత్రి శైలజానాథ్, కళ్యాణదుర్గం, ధర్మవరం నియోజకవర్గాల సమన్వయకర్తలు తలారి రంగయ్య, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, అనంతపురం మాజీ మేయర్ వసీం, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి తదితరులు కలిసి సంఘీభావం తెలిపారు. లింగారెడ్డిపల్లి క్రాస్ నుంచి అనంత సాగరం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు.

**పేదలకు ఉపాధి హామీ పథకం.. ఎన్డీయే.. నిర్వీర్యం**

ఈ సందర్భంగా అనంత సాగరంలో ఏర్పాటు చేసిన సభలో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 2004 వరకు దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. ఉమ్మడి ఏపీలో 1995 నుంచి 2004 వరకు ఏ గ్రామానికి వెళ్లినా ఇళ్లకు తాళాలు వేసి కుటుంబాలకు కుటుంబాలు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లేవారన్నారు. ఇలాంటి తరుణంలో ప్రతి కుటుంబానికి సొంత గ్రామంలోనే వంద రోజులు పని కల్పించేలా 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెచ్చారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో బండ్లపల్లిలో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. పేదలకు ఎంతో ఉపయుక్తంగా ఉండే ఉపాధి హామీ పథకాన్ని ఎన్డీయే ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు.

**కూటమి వంద రోజుల పనిని కల్పించలేని పరిస్థితి**

గతంలో ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులను కేంద్రం అందించేదని తెలిపారు. కొత్త చట్టం ప్రకారం కేంద్రం 60 శాతం.. రాష్ట్రం 40 శాతం నిధులు భరించాల్సిన పరిస్థితి వచ్చిందని, దీని వల్ల రాష్ట్ర ఖజానాపై పెను భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వంద రోజుల పని దినాలు కూడా కల్పించలేని పరిస్థితి ఉందన్నారు. గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2 లక్షల 15 వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని కల్పించారని తెలిపారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 12 వేల కుటుంబాలకు చొప్పున మాత్రమే 100 రోజుల పని కల్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో టీడీపీ ఎన్డీయేలో భాగస్వామిగా ఉండి కూడా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. హక్కులను హరించేటప్పుడు మౌనంగా ఉండడం సరికాదని, అందరూ కలిసికట్టుగా ఉపాధి కూలీల హక్కులను పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు.

# కర్నూలులో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహణ

**సమాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి -టిడిపి జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ పిలుపు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఏప్రిల్ 11)**కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, మాజీ ఎంపీలు డాక్టర్ ఎన్. సంజీవ్ కుమార్, డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు అర్పించి, కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం మాట్లాడిన నాయకులు మహాత్మా పూలే సేవలను స్మరించారు.

కృష్ణమ్మ మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్తగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన, వితంతు వివాహాల ప్రోత్సాహం, మహిళా విద్య అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. 1848లో పుణేలో బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు మార్గం చూపారని వివరించారు.

పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి మానవత్వం నెలకొల్పేందుకు ఆయన చూపిన మార్గం ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.

# అక్షర యోధుడు సామాజిక విప్లవ సూర్యుడు మహాత్మ జ్యోతి రావు పూలే





**చిప్పగిరి, ఏప్రిల్, 11,( రిపబ్లిక్ న్యూస్)** సామాజిక న్యాయం కోసం అచంచలంగా పోరాడిన మహనీయుడు, బాలికలకు విద్యా హక్కు కల్పించిన ప్రథమ యోధుడు, అక్షర యోధుడు, విప్లవ సూర్యుడు అని మహాత్మా జ్యోతి రావు పూలే 200వ జయంతి సందర్భంగ ఘననివాళులు అర్పించిన ఆలూరు తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివ ప్రసాద్ శనివారం ఆలూరులో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, వారిఆశయాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్లూరు మరియు ఓర్వకల్లు సర్పంచులకు తన నివాసంలో ఘనంగా సన్మానం చేసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కల్లూరు ప్రతినిధి, ఏప్రిల్ 11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కల్లూరు మరియు ఓర్వకల్లు మండలాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి నివాసంలో వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ,సుపరిపాలన అందించిన కల్లూరు మరియు ఓర్వకల్లు మండలాలకు చెందిన సర్పంచుల సేవలను ప్రశంసించి, సర్పంచులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,



పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే గ్రామ అభివృద్ధికి కృషిచేసిన ప్రతి సర్పంచ్ అభినందనీయులని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో గ్రామాభివృద్ధి దిశగా జరిగిన మార్పులు సర్పంచుల కృషి వల్లనే సాధ్యమయ్యాయని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపినందుకు సర్పంచులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీకి బలంగా నిలిచి ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకపోయినా పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి, పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం మరియు ఓర్వకల్లు మండల నాయకులు జడ్పీటీసీ,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్లు,ఎంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జ్యోతి రావు పూలే 200 జయంతి

**ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి**





**చిప్పగిరి, ఏప్రిల్, 11, (రిపబ్లిక్ న్యూస్)**ఆలూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు బడుగు బలహీన వర్గ లా ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే గారి జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ కుల వివక్ష, లింగ అసమాన తలపై పోరాడిన గొప్ప సంస్కర్త అని, బాలికల విద్య మరియు మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**గుత్తి ఏప్రిల్ 11 (రిపబ్లిక్ న్యూస్)**




గుత్తి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు మొదట గుత్తి ఆర్ఎస్ పత్తికొండ రోడ్డులో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మహిళల చేత పూలమాల అలంకరణ కావించారు తరువాత బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోన్ ఇంచార్జ్ గద్దల నాగభూషణం మాట్లాడుతూ 18 27 సంవత్సరంలో మహారాష్ట్రలో జన్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే ఉన్నత విద్యను అభ్యసించి అనేక సంఘ సంస్కరణ కార్యక్రమాలు ప్రారంభించారు అని తెలిపారు కుల వివక్ష తాండవిస్తున్న ఆ రోజుల్లోనే మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు తెరిచిన గొప్ప సంఘ సంస్కరణ అభిలాషి పూలే అని తెలియజేశారు. నియోజకవర్గం అధ్యక్షులు విజయ్ గారు మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదట 1848లో మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు చదువు చెప్పటానికి మహిళలు ఎవరు ముందుకు రాకపోతే తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి టీచర్ ట్రైనింగ్ ఇప్పించి ఆమె ద్వారానే పాఠశాలలో నిర్వహించిన నేర్పరి అని తెలియజేశారు 18 72లో సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి భర్త చిన్న వయసులోనే మరణించిన మహిళలకు వితంతు వివాహాలు నిర్వహించిన ఘనుడు అని తెలియజేశారు కులాంతర వివాహాలను ప్రోత్సహించిన ధైర్యశాలి అని కొనియాడారు అనాధ శరణాలయాలను స్థాపించి అదే శరణాలయాల నుంచి ఒక బిడ్డను దత్తత తీసుకొని అతనికి విద్యాబుద్ధులు నేర్పించి డాక్టర్ గా చదివించిన గొప్ప ఆదర్శ దంపతులు పూలే దంపతులు అని ప్రశంసించారు గుత్తి మండల అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ బి వెంకట కొండయ్య బి ఎస్పీ నాయకులు రంగనాయకులు కృష్ణ రంగయ్య ఓబులేసు మహిళా నాయకురాలు రంగమ్మ అనురాధ గొందిపల్లి ఓబుళపతి తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు

# తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

**బండి ఆత్మకూరు, మహానంది మండలాల వైసీపీ శ్రేణులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి**

**బండి ఆత్మకూరు, ఏప్రిల్ 11, (రిపబ్లిక్ న్యూస్):-** గత వైసిపి ప్రభుత్వ హయాంలో వివిధ హోదాల్లో పదవీ బాధ్యతలు చేపట్టి పదవీ విరమణ చేసిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులను శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం ఆయన నంద్యాల పట్టణంలోనీ ఒక ఫంక్షన్ హాల్లో ప్రత్యేకంగా సన్మాన సభ ఏర్పాటు చేసి బండి ఆత్మకూరు,మహానంది మండలాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు అయినటువంటి తాజా మాజీ సర్పంచులకు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈనెల రెండో తేదీ నాటికి గ్రామ సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు పాలన చేపట్టారు. ఈ క్రమంలో శిల్పా చక్రపాణి రెడ్డి తాజా మాజీ గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. వీరితోపాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో పదవీ బాధ్యతలు



చేపట్టిన ఆలయ పాలకమండలి సభ్యులు, సొసైటీ చైర్మన్లు, సభ్యులతోపాటు వివిధ హోదాల్లో పదవీ బాధ్యతలు చేపట్టి పదవి విరమణ చేసిన ప్రతి ఒక్కరిని ఆయన సన్మానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా బండి ఆత్మకూరు మండలంలో 20 గ్రామ పంచాయతీల్లో 16 గ్రామ పంచాయతీలు ఆనాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. మిగిలిన నాలుగు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు సర్పంచులుగా గెలుపొందారు. అనంతరం చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ శ్రేణులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇకనుంచి వైసీపీ శ్రేణులు కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎక్కడికి ఎక్కడ ఎండ కట్టాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత శిల్ప భువనేశ్వర్ రెడ్డి, వైసీపీ మండల ఇన్చార్జి భారెడ్డి భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలకం

**ఆరోగ్య అవగాహన పెంపొందించాలి - విరూపాక్ష రెడ్డి**

**అనంతపురం (గుత్తి) వైద్యం, ఏప్రిల్ 11,( రిపబ్లిక్ న్యూస్ ):** లయన్స్ క్లబ్ ఆఫ్, ఫోర్ట్, గౌతమపురి క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గుత్తిలో మాతృశ్రీ మల్టీ స్పెషలిస్ట్ ఆసుపత్రిలో హెచ్‌పీవీ (సర్వికల్ క్యాన్సర్) వ్యాక్సినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 100 మంది లబ్ధిదారులకు హెచ్‌పీవీ టీకాలు అందించారు. 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు 6 నెలల వ్యవధిలో 2 డోసులు, 15 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి 3 డోసులు ఇవ్వనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ టీకా సర్వికల్ క్యాన్సర్ నివారణలో అత్యంత ప్రభావవంతమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిరం కంపెనీ, లయన్స్ క్లబ్ సభ్యులు మాతృశ్రీ ఆసుపత్రి యాజమాన్యం విశేష సహకారం అందించారు. గైనకాలజిస్ట్ లక్ష్మీ ప్రసన్న వైద్య సేవలు అందించి పాల్గొన్న వారికి అవసరమైన సూచనలు చేశారు.



**ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవకుడు పి ఎమ్ జే ఎఫ్ లయన్ డా. ఎల్.ఎన్. ఎం. విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ సర్వికల్ క్యాన్సర్‌ను నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన రక్షణగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలోని బాలికలు, యువతులు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి



కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే జిల్లా 316జే గవర్నర్ పి ఎమ్ జే ఎఫ్ లయన్ ఇల్లూరి గోపాలకృష్ణ , లయన్ ఆర్.వి. రావు, లయన్ ఖాజా హుస్సేన్ (గుంతకల్ క్లబ్ ప్రెసిడెంట్) ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని అభినందించారు. మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, డాక్టర్ ఎల్లప్ప కార్యక్రమానికి హాజరై నిర్వాహకులను ప్రశంసించారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, సమాజంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని వారు పేర్కొన్నారు.

# పూలే - సామాజిక ఉద్యమ స్ఫూర్తి చిహ్నం

**-డా.యం.ఉమేష్ రావు, కోట చంద్రశేఖర్**



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11, (రిపబ్లిక్ న్యూస్):** అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, కుల వివక్ష లేని సమాజ స్థాపనే లక్ష్యంగా అలుపెరగని పోరాటం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే... సామాజిక ఉద్యమ స్ఫూర్తి చిహ్నం అని శనివారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ కొనియాడారు.
ప్రముఖ సామాజిక తత్త్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే 200 వ జయంతిని పురస్కరించుకొని శనివారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో స్థానిక 18 వ వార్డు పరిధిలోని పూసల వీధి కూడలిలో పూలే చిత్రపటానికి పూజలు చేసి నివాళులు అర్పించిన అనంతరం అందరికీ అంబలి పంపిణీ చేశారు.

### స్త్రీ విద్యకు పునాదులు వేసిన తొలితరం దార్శనికులు - పూలే దంపతులు

అక్షరాన్ని ఆయుధంగా మలచి, దేశంలోనే తొలిసారిగా బాలికల కోసం పాఠశాలను స్థాపించి స్త్రీ విద్యకు పునాదులు వేసిన దార్శనికుడు ఆయన. పూలే అందించిన స్ఫూర్తితోనే, నేడు మన ప్రభుత్వం విద్య, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, మహాత్మా పూలే ఆశయ సాధనలో భాగస్వాములై, సగర్వంగా ముందడుగు వేసి బడుగుల అభివృద్ధికి బాటలు వేద్దాం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి పిలుపునిచ్చారు.

### పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుందాం

భారతీయ సమాజం వివిధ వర్గాలుగా విడిపోవడానికి కారణమైన కులవ్యవస్థపై పూలే దంపతులు చేసిన పోరాటాలు, సమసమాజ స్థాపన కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని, నేడు మన చంద్రబాబు నాయుడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో, నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. స్వర్గీయ పూలే మహనీయుడి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యతగా భావించి ముందుకు నడవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి పిలుపునిచ్చారు.

### బిసి సాధికారత టిడిపి తోనే సాధ్యం

పూలే చూపిన స్ఫూర్తదాయకమైన మార్గంలో నడుస్తూ, స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, దాని తర్వాతనే రాష్ట్రంలో బీసీలకు నిజమైన రాజ్యాధికారం లభించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ రాజకీయ రంగప్రవేశానికి ముందు వరకు అధికార వ్యవస్థ కొద్ది వర్గాలకే పరిమితమై ఉండేదని, మండల వ్యవస్థను ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని వివరించారు. అంతకుముందు ఉన్న రాజరిక, వంశపారంపర్య రాజకీయాలకు చరమగీతం పాడి, సాధారణ వ్యక్తులను కూడా మంత్రుల స్థాయికి ఎదిగేలా అవకాశాలు కల్పించిన మహా నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. స్వర్గీయ యన్టీఆర్ ఆశయ స్ఫూర్తితోనే బీసీల సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళపాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,నూర్ మొహమ్మద్, గాజుల భగత్,సంజాకుల మురళీకృష్ణ,యస్వీ.రమణ,వెంకటేశ్వర్లు, వెంకటరమణ,ఆనంద్ గౌడ్,చంద్రబాబు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, గంగనపల్లి రమేష్, సులేమాన్, ప్రభాకర్, భార్గవ్,చంద్రశేఖర్,చలపతి,తేజ,దండపాణి,కృష్ణయ్య,గోపీ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పిచ్చి పరాకాష్టకు

## ఏపీ జి మరియు బిసి డైరెక్టర్ పులెల రమేష్బాబు .



**ఓబులవారిపల్లి ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందని, ఆయన ఏం మాట్లాడుతాడో ఆయనకే అర్థం కావడం లేదని ఏపీ జి మరియు బిసి డైరెక్టర్ పులేల రమేష్ బాబు అన్నారు, రైల్వే కోడూరు టిడిపి కార్యాలయం శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీ ప్రజలు జగన్మోహన్ రెడ్డి చేసే ప్రతిపాదనలు హాస్యాస్పదంగా ఉందని, రాష్ట్రమంతా నవ్వుకుంటూ ఉన్నారు, వైసిపి వారు రాష్ట్రంలో ప్రబోధించే ప్రతి పని ఆస్యాస్పదంగా కనబడుతుంది అందులో అపసృతులు ,అసత్యాలు, ఆ సందర్భాలు. అవివేకులు అజ్ఞానులు మాట్లాడే మాటల్లాగా ఉన్నాయని ప్రజలు వ్యంగ్యాస్త్రాలు వదులుతున్నారని రమేష్ బాబు అన్నారు, పూర్వము కౌరవుల పక్కనే ఉండి వారి నాశనాన్ని కోరుకున్న శకుని లాగా జగన్మోహన్ రెడ్డికి పనికిమాలిన సలహాలు ఇచ్చి ఆయన పతనాన్ని కోరుకుంటున్నటువంటి వారు ఎక్కువగానే ఉన్నారు, అందుకే మన రాష్ట్రానికి రాజధాని పేరు మావిగన్ చెప్పడం ఎంత హేళనగా ఉందో రివాల్వర్గన్, పారగాన్ అన్నట్లు ఉంది జగన్, భారతదేశంలోనూ మన రాష్ట్రంలోనూ విలువలతో కూడిన పేర్లు ఉన్నాయి నదులు పేర్లతో నేమి అనేక రంగాలలో స్థలాల్లో కూడా గంగ, యమునా, సరస్వతి ,తుంగభద్ర త్రివేణి ,కృష్ణవేణి ,అమరావతి, ఈ పేరులో మాధుర్యం ఉంది వినడానికి వినసొంపుగా ఉన్నాయి అందులో భావం ఎంతో ఇమిడి ఉంది ఇటువంటి పేర్లను విడిచి మావిగన్ పేరు పెట్టడం ఆ పేరు మీ వాళ్ళకు ఇష్టము లేకపోయినా సమర్థించడం ఇది మీకే చెడ్డ పేరు దీనితో మీ విలువలు మరింత పడిపోయాయి అన్నారు,ఇది ఎంతమంది ఈ పేరుమీద ఎన్ని రకాల ఉదాహరణలు చెప్పారో చూడలేదా వినలేదా ఇలాంటి పనికిమాలిన సలహాలు ఎవరి దగ్గర తీసుకోకుండా మంచిగా ఆలోచించి సలహాలు ఇస్తే బాగుంటుంది లేదంటే నగుబాట్లు అయిపోతారు అని ఆయన ఏద్దేవ చేశారు,ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ గండికోటి సుబ్బరాయుడు, చంద్రమౌళి ,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలు



**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్ 11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు బేతంచెర్ల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల ఓ.బి.సి మోర్చా జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ టౌన్ అధ్యక్షులు లెక్చరర్ రవికుమార్, కార్యదర్శి మధు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోర్చా జిల్లా కార్యదర్శి వసంత్ కుమార్, బేతంచర్ల టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ముత్యాల ఎల్లయ్య రాజు, జ్యోతిరావు పూలే ఆశయాలను భారతీయ జనతా పార్టీ ముందుకు తీసుకుని వెళుతూ బడుగు బలహీన వర్గాల వారిని దేశ నాయకులుగా రాష్ట్ర నాయకులుగా తీసుకొని పోయి వారి అభ్యున్నతకు పాటుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, బేతంచెర్ల టౌన్ ప్రధాన కార్యదర్శి రవి శంకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కోట్ల హరికృష్ణ, కార్యదర్శి రాముడు, బేతంచెర్ల మండలం కిసాన్ మోర్చా అధ్యక్షులు ఉన్నం మనోహర్ చౌదరి, పాలం మద్దిలేటి రెడ్డి, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పుష్పాంజలి ఘటించి వారి ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడమే మనము వారికి అందించే నివాళి అని తెలియజేశారు

# మహాత్మ జ్యోతిబాపూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం

## గోరుమానకొండ మోడల్ స్కూల్ - ప్రిన్సిపాల్ మరియు దాస్



**బేతంచెర్ల ప్రతినిధి, ఏప్రిల్,11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండలం గోరుమానుకొండ మోడల్ స్కూల్ నందు మహాత్మ జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలతో మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను అలంకరించి వారిని సన్మానించి, స్మరించుకోవడం జరిగింది. జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని గతంలో ఇదే స్కూల్లో పనిచేసి పి.జి.టి ఇంగ్లీష్ పదోన్నతి మీద బదిలీ అయినా నిరీక్షణ పాఠశాల కొరకు కూల్ అండ్ హాట్ వాటర్ ని ఇచ్చే ఇన్సెలేటర్ ను బహుమతిగా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టీ మర్యాద మాట్లాడుతూ... మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే భారతదేశంలో విద్యావ్యాప్తి కొరకు ఎంతగానో కృషి చేశారని దేశనలుమూలల ఉన్నటువంటి అన్ని అసమానతలను అంతం చేసి సమానత్వాన్ని సాధించాలని భావించి తాము నమ్ముకున్న సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం



తమ జీవితాలను త్యాగం చేశారని తెలియజేశారు. అంతేగాక అసమానతలు అనేక రూపాలలో ఉంటాయని ముఖ్యంగా కులం ,మతం, ప్రాంతం, భాష ,రంగు, రూపం, స్త్రీ, పురుష, ధనిక, పేద, అంగవైకల్యం , మొదలగు అనేక అంశాలలో వివిధ రూపాలలో ఉన్న అసమానత్వాన్ని అంతమొందించాలని జ్యోతిబాపూలే కలలు కనే వారని, ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక్కసారి అయినా మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రలను అధ్యయనం చేసి భవిష్యత్తులో తమ పట్ల ఎదురయ్యేటువంటి ప్రతి వివక్షత నుంచి తమను తమను తాను కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, డి.వెంకటలక్ష్మి, మల్లేశ్వరి, జయమ్మ, చిన్న రంగమ్మ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతిజ్యోతిరావు పూలే

## రాయలసీమ శకుంతల



**కర్నూలు ప్రతినిధి, ఏప్రిల్ 11,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఆర్ ఐ సి సి మెంబర్ రాయలసీమ శకుంతల అన్నారు. శనివారం జ్యోతి రావు పూలే199 వ జయంతి వేడుకలను స్థానిక అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో నిరాశ్రయుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని, విద్య, వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని. పూలె గారు వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సిన అవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారని కనుక సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో ఎలా అణచివేయ బడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చూపించారని ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పూలే గారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమ0 లో వసతి గృహ సంరక్షకురాలు నిరాశ్రయులు పాల్గొన్నారు

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

## విబి గ్రామ జి చట్టాన్ని రద్దు చేయాలి- లిబరేషన్ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వేమన

**అనంతపురం ప్రతినిధి, ఏప్రిల్ 11, (రిపబ్లిక్ న్యూస్):**
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ప్రిపరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన పేర్కొన్నారు. శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ సంఘీభావం తెలిపారు.

### పేద ప్రజలకు ఉపాధి హామీ ఎంతో ఉపయోగం

ఈ సందర్భంగా సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ అనంతపురం ఉమ్మడి జిల్లా కార్యదర్శి వేమన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం దేశంలోని పేద ప్రజలకు, గ్రామీణ కార్మిక వర్గాలకు జీవనాధారంగా నిలిచిన హక్కు చట్టం. ఇది కేవలం ఉపాధి పథకం మాత్రమే కాదు గ్రామీణ పేదల జీవన భద్రతకు, ఆర్థిక స్వావలంబనకు బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ముఖ్యంగా రాయలసీమ లాంటి ప్రాంతంలో ఒకపక్క నిత్యం కరువుతో కొట్లాడుతూ మరోపక్క వివిధ ప్రాంతాలకు వలసలు వెళుతున్నటువంటి పేద ప్రజలకు ఈ ఉపాధి హామీ పథకం ఎంతో ఉపయోగం కానీ ఈరోజు కేంద్ర ప్రభుత్వం దీనిని పూర్తిగా బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందన్నారు. గతంలో 90 శాతం కేంద్రం నిధులు ఇస్తే 10 శాతం మాత్రమే రాష్ట్రాలపై ఉండేది కానీ ప్రస్తుతం దీనిలో మార్పులు చేస్తూ కేంద్రం 60 శాతం ఇస్తే రాష్ట్రం 40 శాతం ఇవ్వాలని కండిషన్ పెట్టి ఈరోజు గ్రామీణ నిరుపేద ప్రజలకు ఉపాధి అందకుండా చేయడమే లక్ష్యంగా ఉందన్నారు. అయితే లక్షల కోట్ల అప్పుల లో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు 40 శాతం ఇవ్వలేమంటూ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయలేమంటూ చేతులెత్తేయడం గమనించవచ్చన్నారు. కాబట్టి ఈ చట్టాన్ని మరింత బలంగా చేకూర్చి కేంద్రమే పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేయడం చేశారు.




### కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా రూపొందించబడింది

ఈ చట్టాన్ని బలహీనపరచడం, నిధులు కోతలు విధించడం, పనిదినాలను తగ్గించడం వంటి చర్యలు కార్మిక వర్గాలపై నేరుగా దాడి చేయడమే. కాబట్టి ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేసి, పనిదినాలను పెంచి, సరైన వేతనాలతో పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే సమయంలో, కార్పొరేట్ ప్రయోజనాల కోసం తీసుకువస్తున్న విబిజి రామ్ జి చట్టం వంటి విధానాల వలన గ్రామీణ ప్రజలు పూర్తిస్థాయి అన్యాయానికి గురికాక తప్పదని, ఈ చట్టంలో నూతనంగా వ్యవసాయ పనులు ఉంటాయో అప్పుడు ఈ చట్టాన్ని ఉపయోగించుకోకుండా పని కల్పించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టంలో ఉన్న నిబంధనలు, ఈ చట్టం గ్రామీణ పేదల హక్కులను హరించి, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా రూపొందించబడిందన్నారు. కాబట్టి ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ నేపథ్యంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ప్రజల సమస్యలను ముందుకు తీసుకువచ్చే పోరాటంగా భావిస్తున్నామన్నారు. గ్రామీణ కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటానికి సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ పూర్ణ సంఘీభావం తెలుపుతోందన్నారు. ప్రస్తుతం దేశంలో అమలవుతున్న కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజల సంక్షేమాన్ని కాదని లాభాల కోసం పనిచేస్తున్నాయన్నారు. దీనికి వ్యతిరేకంగా అన్ని ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు, రైతులు ఏకమై పోరాడాలి. హక్కుల సాధన కోసం, సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఈ పోరాటాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ (యమ్ యల్) లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు పరుశురాముడు, భీమేష్, బాలకృష్ణ, సుజాతమ్మ, కన్యాకుమారి, పోల లక్ష్మీనారాయణ, శివప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి ముందస్తు గ్రామంలో అందరూ కూడా గ్రామాల్లో ఉత్సాహంగా జరిపాలి

## - అబ్బ కల దొడ్డి గ్రామస్తులు

**శాంతిపురం ( రిపబ్లిక్ న్యూస్) ఏప్రిల్ 13**
అబ్బ కల దొడ్డి,గ్రామాల్లో బహుజన సేన నాయకులు ముందస్తుగా ఏప్రిల్ 14 జరగబోయేఅంబేద్కర్ గారి జయంతి సందర్భంగా అందరిలోనూ ముందుగానే అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకునే సందర్భంలో అందరూ కూడా జ్ఞానంతో అంబేద్కర్ జయంతి జరుపుకోవడానికి గల ముందస్తు జాగ్రత్తలు సదుపాయం కల్పించుకుంటున్నారు ఈ కార్యక్రమానికి బహుజనసేన శాంతిపురం మండల కార్యదర్శి గణేష్ కుమార్ ధనుష్ మరియు బహుజన జన నాయకులు పాల్గొనడం జరిగినది





ప్రజా రిపబ్లిక్



# ఫూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి

## మహాత్మా జ్యోతిరావు ఫూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఫూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.
శనివారం, మెదక్ జిల్లా కేంద్రంలోని ధ్యాన్చంద్ చౌరస్తాలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ప్రజా ప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఫూలే విగ్రహానికి కలెక్టర్లి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు ఫూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు

**సామాజిక అసమానతనలు తొలగించడమే ఫూలే ఆశయం -మహాత్మ జ్యోతిబా ఫూలే ఆశయాలను, ఆలోచనలను ఆచరించాలి**





**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జ్యోతిబాఫూలే జయంతిని పురస్కరించుకుని తమ ఆటపాటలతో సభా ప్రాంగణాన్ని ఉత్తేజపరిచారుజిల్లా కలెక్టర్ ప్రతిమా.సింగ్ శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా ఫూలే 200వ జయంతి వేడుకల్లో అదరపు కలెక్టర్ నగేష్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ నరేష్ , వివిధ కుల సంఘాల నాయకులలతో కలిసి కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు. దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు ఫూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు. అంతకుముందు వివిధ కుల సంఘాల నాయకులు జ్యోతిబాఫూలే గొప్పదనాన్ని వివరిస్తూ వక్తలు తమ సందేశాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగా కిషన్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు, నాయని బ్రాహ్మణి సంఘం అధ్యక్షులు శ్రీ ఉప్పల స్వామి, మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం, బి సంగమేశ్వర్ సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాలోనే ఎన్నికల జరపాలి

**: ఆదూరి మారుతి రాజు**

**భట్రాజు సంఘం ఎన్నికల్లో సొంత జిల్లా వారికే ప్రాధాన్యత ఇవ్వాలి**

**సంఘ ఐక్యతను చెడగొట్టే వారిపై చర్యలు చేపట్టండి**

**సొంత జిల్లాలో ప్రాధాన్యత లేని వారికి వేరే జిల్లాలో ప్రాధాన్య ఎలా ఇస్తారు**

**కుల సంఘ పెద్దలు మౌనం విడాలి**

**సంఘ అభివృద్ధికై అందరూ పాటుపడాలి**

**ప్రజా పాలనలో ఉన్నామా రాజరికపాలలో ఉన్నామా**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధిఏప్రిల్ 11( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ భట్రాజు సంఘం జిల్లా ఎన్నికలు రసవత్తరంగా మారాయని తెలంగాణ భట్రాజు సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆదూరి మారుతీ రాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించకుండా ఎన్నికలు నిర్వహించడం, జిల్లాలకు సంబంధంలేని వ్యక్తులకు ఇతర జిల్లాలో పోటీ చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల నిర్వహించకుండా బీరంగూడ లో నిర్వహించడం జిల్లాకు సంబంధం లేని వారిని ప్రోత్సహిస్తున్న వారి పై సంఘ పెద్దలకు ఫిర్యాదు చేస్తామని, సంగారెడ్డి జిల్లా ఎన్నికల్లో ఇతర జిల్లాల వ్యక్తులు పోటీ చేయొద్దని ఈ సందర్భంగా అన్నారు.
రాష్ట్ర నాయకత్వం ఈ విషయం పై నిర్ణయం తీసుకోవాలని అలా జరగని పక్షంలో ఇతర జిల్లా వ్యక్తులకు ఏ జిల్లాలోనైనా పదవులు ఇస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదని, ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ఏ జిల్లా వ్యక్తులు ఆ జిల్లాలోని పోటీ చేయాలని బైలాలో ఉన్న వివిధ విధానాలు తప్పకుండా పాటించాలని, ప్రజా పాలనలో ఉన్నామా రాజ్యాంగ పాలనలో ఉన్నామా అని ప్రశ్నించారు. అలా కాదని ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అవసరమైతే న్యాయస్థానం వరకైనా వెళ్తామని ఈ సందర్భంగా మారుతి రాజు అన్నారు.


# జోగిపేటలో పార్టీలకతీతంగా ఫూలే జయంతి



**అందోల్ నియోజకవర్గం ఏప్రిల్ 11( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగుపేట పట్టణ కేంద్రంలో హనుమాన్ చౌరస్తా లో మహాత్మ జ్యోతిబాఫూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన సందర్భంగా మహానీయుల ఉత్సవ కమిటీ సమన్వయకర్తలు డాకూర్ శంకరయ్య పి మొగులయ్య మాట్లాడుతూ ఆధునిక భారతదేశ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు భారతదేశ మహిళల సాధికారితకు విద్యకు బాటలు వేసిన మహానుభావుడు ప్రపంచ మేధావి చీకటి సమాజంలో అక్షరాల జ్యోతి వెలిగించి సమతా మమతలకు సత్యశోధకుడిగా నిలిచి సామాజిక న్యాయానికి శిఖరం గా మారి అట్టడుగు వర్గాలకు వెలుగు చూపిన మహానుభావుడు ఆయన త్యాగాల పునాదుల మీద నేటి సంస్కరణలు చైతన్యాలు పెరుగుతున్నాయి 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన పూలే వెనుకబడిన మాలి కులానికి చెందినవాడు చిన్నప్పటి నుంచి కష్టాలు కుల వివక్షను ఎదుర్కొన్నాడు చదువు మానిపించిన తిరిగి పట్టుదలతో చదివి థామస్ పెయిన్ రచనల ప్రభావంతో మానవ హక్కుల కోసం పోరాటం ప్రారంభించారు ఒక బ్రాహ్మణ వివాహంలో అతని జీవితాన్ని మార్చి కుల వివక్ష పై పోరాటానికి నాంది పలికింది సమాజంలో శూద్రులు అతిశూద్రులు మహిళలు ఎదుర్కొంటున్న అన్యాలను గుర్తించి వారి విముక్తి కోసం సత్యశోధక సమాజ్ స్థాపించారు బ్రాహ్మణ ఆధిపత్యం మూఢనమ్మకాలు మను శృతి వంటి వివక్ష బావ జవజాలాలను ఖండించాడు మనుషులందరూ సమానమే అనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మి సామాజిక ప్రజాస్వామ్యం అవసరమని చెప్పారు మహిళ విద్యకు మార్గదర్శకుడైన పూలే తన భార్య సావిత్రిబాయి పూలే ను ముందుగా చదివించి బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలలు స్థాపించాడు వితంతువుల పునర్వివాహాలకు ప్రోత్సాహం ఇచ్చి గర్భిణి వితంతువుల కోసం ఆశ్రయం ఏర్పాటు చేశాడు మహిళల కన్నీటిని ఆపేందుకు వారికి విద్యనే ఆయుధాన్ని ఇచ్చిన మహానుభావుడు సమాజంలోని ప్రతి మనిషికి సమాన హక్కులు స్వేచ్ఛ కలగాలని ఆకాంక్షించారు

# డాక్టర్ పైడి అంకయ్య కి అంతర్జాతీయ గౌరవం

**పుంగనూరు ఎప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్ :**




సమాజ సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య కి అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది. ప్రపంచ బుక్ ఆఫ్ ఎక్స లెన్స్ రికార్డ్ సంస్థ వారు ఆయనకు ప్రతిష్టాత్మకమైన సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స లెన్స్ పురస్కారాన్ని అందజేశారు. డాక్టర్ అంకయ్య సమాజ సేవలో చూపిన అసాధారణ ప్రతిభ, అంకితభావం, నిబద్ధత మరియు ప్రభావవంతమైన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. ముఖ్యంగా విద్యా రంగం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పలు సేవా కార్యక్రమాల ద్వారా ఆయన సమాజానికి చేసిన సేవలు విశేషంగా నిలిచాయి. వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ డాక్టర్ పైడి అంకయ్య సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన కృషి ఇప్పటికే జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోగా, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందడం విశేషంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు డాక్టర్ పైడి అంకయ్య కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి

**---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**






**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** యువతను మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ సునీతా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ డా:శివదయాలతో కలిసి మత్తుపదార్థాల చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. మత్తుపదార్థల చికిత్స కేంద్రం పని విధానాన్ని, ల్యాబ్ లను, కౌన్సిలింగ్ ప్రదేశాన్ని, చికిత్స విధానాన్ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపర్డెంట్ ఛాంబర్ లో వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ.. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని, చెడు వ్యసనాలు అలవాటు పడిన వారిని తక్షణమే చికిత్స అందించి, సాధారణ వ్యక్తులుగా తీర్చిదిద్దాలని వైద్యులకు పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలు బానిసైతే జీవితాలు చీకటి మార్గం వైపు పయనిస్తాయని, అలాంటి చెడు దారిని ఎన్నుకోకుండా యువత సన్మార్గం వైపు ప్రయాణించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై వైద్య విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రం, షీల్డ్ ను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ మహేష్ వైద్యాధికారులు , వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి

**అల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉప అధ్యక్షులు దళిత రత్న సాయమోళ్ల నర్సింగ్ రాజ్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (రిపబ్లిక్ న్యూస్)**
హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామంలోఅల్ ఇండియా సమతా సైనిక్ దళ్ అధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించుకుని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకోవడం జరిగింది. ఈ సంద్భంగాఅల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాఅధ్యక్షులు దళిత రత్న సాయమోళ్ల నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ, సమాజంలో కుల వివక్ష, అణగారిన వర్గం పై పోటటంచేసి వెనకబడిన బడుగు బలహీనర్గాలకు హక్కులు, మహిళా విద్యావకాశం కల్పించిన గొప్ప సంగసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే, ఆయన భారత విద్య పౌరులకు స్ఫూర్తి, చీకటి బతుకులలో వెలుగు పూలే గారు అని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలోగ్రామ కమిటీ మాజి ఉప అధ్యక్షులు ఎస్ కృష్ణ విజయ్ శివ శంకర్ నాగరాజు లింగరాజు రాకేష్ విక్కీ రాజన్వికి

# ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి

**నివాళులర్పించిన దళిత, సామాజిక సంఘాల నేతలు**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (రిపబ్లిక్ న్యూస్)**జోగిపేట్ మరియు ఆందోల్ నాయకులు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనం, అవిద్యపై పోరాడి వెలుగులు నింపిన విప్లవమూర్తి, మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దళిత మరియు సామాజిక సంఘాల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన గౌరవమని కొనియాడారు. విద్యతోనే బతుకులు మారుతాయని నమ్మిన మహనీయుడు పూలే అని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నేతలు పిట్ల కృష్ణ టిఆర్ఎస్ నాయకులుఆందోల్ మల్లేశం: సంగారెడ్డి జిల్లా మాల మహానాడు అధ్యక్షులుముప్పారం పద్మారావు: సామాజిక హక్కుల సంఘం తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ముఖ్య అతిథులు: బీఆర్ఎస్ (టిఆర్ఎస్) నాయకులు శంకరయ్య, మొగులయ్యపాల్గొన్న ఇతర ప్రముఖులు: దుర్గయ్య, సారా శ్రీధర్, వెంకటేశం, సంజీవయ్య, లక్ష్మణ్ తెలంగాణ మరి దశ ఉద్యమ కారులు ఏర్పుల రాజు తదితరులు పాల్గొన్నారు

# శాంతిపురం నడిబొడ్డున అంబేద్కర్ సర్కిల్ వద్ద ఘనంగా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు

**శాంతిపురం ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్**







శాంతిపురం బహుజన సేన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిబాఫూలే స్త్రీల చదువుల కోసం అభ్యున్నతి కోసం సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే గారిని స్మరించుకుంటూ 199 జయంతి సందర్భంగా కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి
తన సొంత భార్యని ఈ దేశపు మొట్టమొదట ఉపాధ్యాయులుగా చదువు నేర్పించి తీర్చి దిద్దిన వ్యక్తి జ్యోతిబాఫూలే సాక్షాత్తు జాతిపిత ఈ భారత దేశపు ప్రజలు ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురువు అయినటువంటి డాక్టర్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది ఈ మహోన్నతమైన కార్యక్రమానికి హాజరు ఆయన బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప మరియు కుప్పం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్ మహేష్ కుమార్ నియోజకవర్గ యువత అధ్యక్షులు నందకుమార్ చక్రవర్తి శాంతిపురం మండల యువత అధ్యక్షులు శ్రీనాథ్ బాబు శాంతిపురం కార్యదర్శి గణేష్ మరియు శాంతిపురం మండల ఇన్చార్జ్ వెంకటేష్ బాలాజీ శ్రీను మనీ చంద్రు కుమార్ ధనుష్ మరియు భారీ సంఖ్యలో బహుజన సేన నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది....

# పూలే ఆశయాలు ఆచరణలో పెట్టాలి









**మంత్రి ఎన్ఎండీ ఫరూక్**

**నంద్యాలలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు**

**సామాజిక సమానత్వానికి పూలే చూపిన మార్గం స్ఫూర్తిదాయకం**

**బాల్య వివాహాల నిర్మూలనకు సమాజం ముందుకు రావాలి**

**పుస్తక పఠనం ద్వారా నాయకత్వ లక్షణాల వికాసం -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 11 (రిపబ్లిక్ న్యూస్):** సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే గారి 200వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొని పూలే విగ్రహానికి పుష్పమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జయంతోత్సవ సభను మంత్రి, కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ మాట్లాడుతూ పూలే గారు భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడని పేర్కొన్నారు. కుల, మత వివక్షలను ఎదుర్కొంటూ సమాన హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విద్యే ప్రధాన సాధనమని పూలే గారు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ, సామాజిక సంస్కరణలను ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ముఖ్యంగా మహిళల సాధికారతకు తీసుకున్న చర్యలు, వెనుకబడిన వర్గాలకు కల్పించిన అవకాశాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. మైనారిటీల కోసం గురుకుల విద్యా సంస్థలు, ఆరోగ్య సదుపాయాల విస్తరణ వంటి కార్యక్రమాలు సామాజిక న్యాయానికి దారితీసినవని వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పేందుకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ విద్య ప్రాధాన్యతను ఆయన ఎంతో ముందుగానే గుర్తించి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో ఆడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. "ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది" అనే భావనను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలు వంటి సామాజిక సమస్యలు ఇంకా కొంతవరకు కొనసాగుతున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలను కనీసం డిగ్రీ స్థాయి వరకు చదివించి, వారు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా నిలబడేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. జ్యోతిబా పూలే పేరుతో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రీ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ద్వారా వేలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు. విద్యార్థుల పోషణ కోసం 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం', అవసరమైన విద్యాసామగ్రి కోసం 'విద్యార్థి మిత్ర' పథకం అమలు అవుతున్నాయని తెలిపారు. డిజిటల్ బోధన విధానాల ద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పుస్తక పఠనం అలవాటు ద్వారా జ్ఞానం పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, యువత దీనిపై దృష్టి పెట్టాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారి జీవితం సామాజిక న్యాయం కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని అన్నారు. బాల్య వివాహాలు, కుల అసమానతలు, వితంతు వివాహాల నిషేధం వంటి అనేక సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజాన్ని మార్పు దిశగా నడిపిందన్నారు. ఈ మార్పుకు మూలం విద్య మరియు చైతన్యమేనని, భావితరాలకు ఈ విలువలను చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు రమణయ్య గౌడ్, జిల్లెల్ల శ్రీనివాసులు, బాలస్వామి, నాగశేషుడు, సుధాకర్, రామచంద్రరావు, కొమ్ము పాలెం శ్రీనివాసులు, వేణుగోపాల్ నాయుడు తదితరులు జ్యోతిరావు పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 111 మంది రైతులకు డీ-నోటిపై పత్రాలు

## కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ







**దీర్ఘకాల భూ సమస్యలకు పరిష్కారం**

**నంద్యాలలో ప్రత్యేక డ్రైవ్ ఫలితం**

**చుక్కల, 22ఏ భూముల సమస్యలకు క్లియర్ గ్రీన్ సిగ్నల్**

**'మీ భూమి మీ హక్కు' లక్ష్యంతో ముందుకు జిల్లా యంత్రాంగం**

**ప్రతి 15 రోజులకు భూ సమస్యల పరిష్కారం - కలెక్టర్ హామీ**

**పారదర్శకంగా డీ-నోటిఫికేషన్ ప్రక్రియ**

**రైతుల సమస్యలకు తక్షణ పరిష్కారం**

**- జిల్లా పరిపాలనకు ప్రజల ప్రశంసలు**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 11 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూములు, 22ఏ-1 నిషేధిత జాబితా భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తూ 111 మంది రైతులకు డీ-నోటిఫికేషన్ క్లియరెన్స్ పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు, మండల తాసిల్దార్ లు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 111 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలు అఅ అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సుమారు 400 మంది ప్రజలు హాజరవుతుండగా, అందులో 90 శాతం సమస్యలు భూములకు సంబంధించినవేనని తెలిపారు. ముఖ్యంగా ఆన్‌లైన్ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోవడం, తప్పుగా ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. తహసీల్దార్‌లు రికార్డింగ్ అధికారులుగా మాత్రమే వ్యవహరిస్తారని, భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని స్పష్టం చేశారు. నమోదైన డాక్యుమెంట్లు, భూమిపై ఉన్న అనుభవం (పొజెషన్) ఆధారంగా నిజమైన హక్కుదారుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయడం వారి బాధ్యత అని వివరించారు. జిల్లాలో భూవివాదాలకు ప్రధాన కారణాలు కుటుంబ తగాదాలు, ప్రభుత్వ భూములపై అక్రమ క్రయవిక్రయాలు అని కలెక్టర్ పేర్కొన్నారు. అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడం, అమ్మడం వంటి చర్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ఇప్పటికే బనగానపల్లిలో జరిగిన ఇలాంటి అక్రమ విక్రయాలను రద్దు చేసినట్లు తెలిపారు. వాగులు, వంకలు, చెరువులు వంటి ప్రకృతి వనరులు సామాజిక ఆస్తి అని, వాటిని ఆక్రమించకుండా సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి వనరులు అందించాలంటే ఇవి రక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రెవెన్యూ నిర్ణయాలపై అసంతృప్తి ఉన్న వారు తహసీల్దార్ స్థాయి తర్వాత ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని, అనంతరం జాయింట్ కలెక్టర్ వద్ద రివిజన్ పిటిషన్ వేయవచ్చని, చివరికి హైకోర్టును ఆశ్రయించే అవకాశమూ ఉందని తెలిపారు. చుక్కల భూముల సమస్యకు చారిత్రక నేపథ్యం బ్రిటీష్ కాలంలో సర్వే సమయంలో పట్టాదారు వివరాలు లేని భూములకు 'చుక్కలు' గుర్తులు పెట్టడం వల్ల ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయని కలెక్టర్ వివరించారు. ఈ భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 2017లో డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్ చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం 2005కు ముందు నుంచి సాగులో ఉన్న లేదా అధీనంలో ఉన్న భూములను గుర్తించి అర్హులకు పట్టాదారు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని వివరించారు.

### పెండింగ్ కేసులకు వేగవంత పరిష్కారం

జిల్లాలో సుమారు 150 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, అందులో 111 కేసులను పరిశీలించి ఆమోదించినట్లు తెలిపారు. మరో 280 ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఒకే సర్వే నంబరులో ఉన్న భూములను సబ్‌డివిజన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తూ వీఆర్వో లాగిన్‌లో అప్లోడ్ అయిన దరఖాస్తులను తహసీల్దార్ స్థాయిలో త్వరితంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 29 వేల ఎకరాలకు సంబంధించిన 26 వేల మంది పట్టాదారుల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. కొన్ని దరఖాస్తులు వాగు పోరంబోకు భూములు ఆక్రమించడం, కోర్టు వివాదాలు ఉండడం వంటి కారణాలతో తిరస్కరించినట్లు చెప్పారు.

### పారదర్శకత అవినీతి నిరోధం

డీ-నోటిఫికేషన్ ప్రక్రియలో ఎవరైనా డబ్బులు అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించిన తర్వాతే ఆదేశాలు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు.

### రైతుల సంతృప్తి

ఒక రైతు తన 49 ఎకరాల భూమి సమస్యను కేవలం 6 నెలల్లో పరిష్కరించుకున్నట్లు పేర్కొంటూ, సాధారణంగా సంవత్సరాలు పట్టే సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

### భవిష్యత్ లక్ష్యాలు

మిగిలిన కేసులను వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖరీఫ్ సీజన్ నాటికి రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రీ-సర్వే కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు "మీ భూమి మీ హక్కు" కింద స్పష్టమైన పత్రాలు అందజేయడం లక్ష్యమని పేర్కొన్నారు. పాస్ పుస్తకాలలో తప్పులు ఉంటే సవరణ మాడ్యూల్ ద్వారా సరిదిద్ది రైతులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 111 మంది రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా డీ-నోటిఫై పత్రాలు అందచేశారు.

# పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన





**- కలెక్టర్ రాజకుమారి పిలుపు**

**పిల్లల అభివృద్ధిలో తొలి రెండేళ్లు కీలకం - కలెక్టర్**

**స్క్రీన్ టైమ్ తగ్గించి ఆటలు, పుస్తక పఠనం పెంచాలి**

**మహిళా, శిశు అభివృద్ధి అధికారులకు ఓరియంటేషన్ ట్రైనింగ్**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 11 రిపబ్లిక్ న్యూస్**

జిల్లాలో ఈ నెల 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడా ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా మరియు శిశు అభివృద్ధి, సాధికారత శాఖలో పనిచేస్తున్న అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "పోషణ్ పక్వాడా" 8వ ఎడిషన్ కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ వరకు సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల్లో పోషకాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్యాక్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం వల్ల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు పడుతున్నాయని ఆమె హెచ్చరించారు. అధిక ఉప్పు, సోడియం కలిగిన ఆహారం వల్ల రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, మూత్రపిండ సమస్యలు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే జంక్ ఫుడ్ వల్ల ఖాళీ కేలరీలు అధికంగా శరీరంలో చేరి ఊబకాయం, మధుమేహం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. పీచు పదార్థాల లోపం కారణంగా జీర్ణక్రియ సమస్యలు, మలబద్ధకం వంటి ఇబ్బందులు వస్తాయని, సహజమైన పండ్లు, కూరగాయలు, పోషకాహారం తీసుకొనేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అదనపు చక్కెరలు, ప్రిజర్వేటివ్స్ ఉన్న ఆహారం పిల్లల్లో ప్రవర్తనా సమస్యలు, ఏకాగ్రత లోపం, అతి చురుకుదనం వంటి సమస్యలకు దారితీస్తుందని తెలిపారు.మన సంప్రదాయ ఆహారం ఆరోగ్యానికి బలమని, స్థానిక ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పిల్లల అభివృద్ధిలో తొలి రెండేళ్లు అత్యంత కీలకమని, ఈ సమయంలోనే 80 శాతం మెదడు అభివృద్ధి జరుగుతుందని ఆమె వివరించారు. చిన్నారులకు చక్కెర వినియోగాన్ని తగ్గించడం, మొబైల్ ఫోన్లు, టీవీ స్క్రీన్‌లను దూరంగా ఉంచడం అత్యంత అవసరమని చెప్పారు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల నిద్రలేమి, కంటి సమస్యలు, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య పోషకాహారం, క్రమబద్ధమైన ఆటలు, కుటుంబంతో గడిపే సమయం కీలకమని పేర్కొన్నారు. ఇంటి లోపల, బయట ఆటలు ఆడేలా ప్రోత్సహించడం ద్వారా శారీరక, సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు. అలాగే పుస్తక పఠనం, కథలు చెప్పడం వంటి అలవాట్లు పిల్లల్లో ఊహాశక్తి, సృజనాత్మకతను పెంపొందిస్తాయని, భాషా నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. పెద్దలతో సమయం గడపడం ద్వారా కుటుంబ బంధాలు బలపడటమే కాకుండా సంప్రదాయాలు తదుపరి తరాలకు చేరుతాయని పేర్కొన్నారు. పిల్లల శ్రేయస్సు కోసం ఇప్పటి నుంచే సరైన నిర్ణయాలు తీసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ అధికారి లీలావతి, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు, మాదక ద్రవ్యాల నియంత్రణకు ఈ కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలు

**డిఎస్పీ రామాంజి నాయక్ -ఆపరేషన్ "వజ్రప్రహార్"లో భాగంగా ఆత్మకూరు సబ్ డివిజన్‌లో కార్డన్ అండ్ సర్చ్**

**ముఖ్యమైన ప్రాంతాలు, అనుమానితుల ఇళ్లు, శివారు ప్రాంతాలను తనిఖీ**



**నంద్యాల క్రైం, ఏప్రిల్ 11, (రిపబ్లిక్ న్యూస్):** మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా జిల్లా పరిధిలోని ఆత్మకూరు సబ్ డివిజన్ డిఎస్పీ రామాంజి నాయక్ ఆధ్వర్యంలో శనివారం అమలాపురం, కృష్ణపురం మొదలగు ప్రాంతాలలో సుమారు 35 మంది పోలీసు సిబ్బందితో నేడు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రామాంజి నాయక్ మాట్లాడుతూ నేరగాళ్ల కదలికలను కనిపెట్టేందుకు, మారుమూల ప్రాంతాలను తనిఖీ చేసేందుకు ఈ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. అనుమానితులు, నేరచరిత్ర గలవారి ఇళ్ళలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళు ్లు, ఖాళీ భవనాలు, ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారికి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహించి నేర నియంత్రణకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపి ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో ఆత్మకూరు టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు మహేశ్వర్ రెడ్డి, సురేశ్ కుమార్ రెడ్డి, నారాయణ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com